విద్యతోనే సమాజంలో గుర్తింపు : అదనపు కలెక్టర్

విద్యార్థినులకు బహుమతి అందజేస్తున్న ఏసీ లెనిన్‌వత్సవ్ టోప్పో

మహబూబాబాద్, జనవరి 24: విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని, విలువలు పెరుగుతాయని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్ టోప్పో అన్నారు. బుధవారం ప్రపంచ బాలికల దినోత్సవాన్ని మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడీవోసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థుల పరీక్షల ఫలితాల శాతాన్ని పెంచేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రేరణ కార్యక్రమం నిర్వహించాలని, సంబంధిత కరపత్రాలు, పోస్టర్లు, బ్యానర్లను ఆవిష్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాల్లో, సాంకేతిక విద్యలో రాణించాలన్నారు. అప్పుడే బాల్య వివాహాలు అంతరించిపోతాయని, మహిళలు వ్యక్తిత్వ వికాసంతో సమాజంలో విలసిల్లుతారన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, డిప్యూటీ సీఈవో నర్మద, సీడీపీవో శిరీష, సఖీ సెంటర్ సెంట్రల్ అడ్మిన్ శ్రావణి, చైల్డ్ వెల్ఫేర్ స భ్యుడు డేవిడ్, విజయకుమారి, డీఎంహెచ్‌వో అంబరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

కొత్తగూడ, జనవరి 24: ఖమ్మంలో మార్చి 2, 3, 4 తేదీల్లో నిర్వహించనున్న విప్లవ సంస్థల ఐక్యత మహా సభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్), మాస్ లైన్ (ప్రజాపంథ) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ముస్మీ గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ (ఎంఎల్) రివాల్యూసనరీ, పీసీసీ సీపీఐ (ఎంఎల్)సంస్థలు దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రజాపంథ కొత్తగూడ, గంగారం మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్, డివిజన్ నాయకులు గొంది సమ్మన్న, మాజీ ఎంపీటీసీ కల్తి ఎర్రక్క, కిరణ్, సక్రు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు విద్యార్థికి ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జనవరి 24: ఈ నెల 26న ఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి జేపండు పాల్గొననున్నట్లు హెచ్‌ఎం వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు ధరావత్ మోహన్‌నాయక్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పండును ఐటీడీఏ పీవో అంకిత్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ఎర్రయ్య, ఏసీఎంవో ఈరులాల్, ఏటీడీవో సత్యవతి అభినందించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు మండలం, వావిలాల కాపురస్తులగు శ్రీమతి బొల్లెపెల్లి వాణి, భర్త : బొల్లెపెల్లి రఘుపతి, నివాసం: గ్రామం: వావిలాల, మండలం: నెల్లికుదురు, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరామ ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 679/2023, తేది: 20-01-2023 మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (5) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, తొర్రూరు పట్టణములోని రెవెన్యూ సర్వే నెం. 51/B1, ప్లాటు నెం.1 (Part), విస్తీర్ణం: 135.65 చ.గ.లు సమము 113.41 చ.మీ.లు సమీప డోర్ నెం. 16. గల దానికి హద్దులు: తూర్పు: 25 ఫీట్ల ప్రపోజుడ్ రోడ్డు, పడమర: ప్లాటు నెం. 9లోని స్థలము, ఉత్తరం: ప్లాటు నెం. 1 (Part) లోని స్థలము, దక్షిణం: బండారు శ్రీకాంత్ స్థలము.

తేది. 24-01-2024

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

భోజ్యానాయక్‌ను పరామర్శిస్తున్న ఎంపీ కవిత

ఎంపీ పరామర్శ..

కురవి, జనవరి 24 : సీరోలు మండల బీఆర్ఎస్ నాయకుడు భోజ్యానాయక్ ఆరోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం ఎంపీ మాలోత్ కవిత అతడి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల ను అడిగి తెలుకున్నారు. పార్టీ మం డల నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్‌కు సొంత భవనం ఏర్పాటు చేయాలి

కురవి, జనవరి 24: మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. బుధవారం తహసీల్దార్ సునీల్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. జ్యోతిబాసు, వీరేందర్, ము రళి, గణేశ్, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆటో చోరీ

డోర్నకల్, జనవరి 24: ఆటో చోరీ జరిగిన ఘటన డోర్నకల్ మున్సిపాలిటీ సుభాష్ స్ట్రీట్‌లో బుధవా రం జరిగింది. ఎస్సై సంతోష్‌రావు కథనం ప్రకారం.. సుభాష్ స్ట్రీట్‌కు చెందిన స్వామి తన ఆటోను ఈ నెల 21న రాత్రి తన ఇంటి వద్ద నిలుపగా గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకెళ్లాడు. బా ధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Thorrur Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Darshanala Umesh S/o Iddaiah Resident of Dantalapalli Village, Dantalapalli Mandal of Mahabubabad by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agreements, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

పురపాలకసంఘం తొర్రూరు, మండలం, మండల పరిషత్తు తొర్రూరు, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ పరిధిలో గల తొర్రూరు పట్టణములోని సర్వే నెం. 265/12/2 మింజుంలే ఖాళీస్థలం విస్తీర్ణం 121.12 చ.గ.లు సమము 101.27 చ.మీ.లు ఇందులో ఎలాంటి కట్టడములు, నిర్మాణములు లేవు. దీనికి గల హద్దులు: తూర్పు: ఎమ్. వీరస్వామి గారి స్థలము, పడమర: దురిశెట్టి కృష్ణ గారి స్థలము, ఉత్తరం: 12 ఫీట్ల రోడ్డు, దక్షిణం: ఇతరుల స్థలము.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
(A Govt. Of India Under Taking)
మహబూబాబాద్ శాఖ, మహబూబాబాద్ జిల్లా

బంగారు వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా వ్యవసాయం, వ్యవసాయేతర అవసర నిమిత్తం మా బ్రాంచి నందు బంగారు ఆభరణములు తాకట్టుపెట్టి అప్పు తీసుకొని సంవత్సరం దాటినను ఇంతవరకు విడిపించని ఋణ గ్రహీతలు మరియు ఇతర ఋణములు తీసుకొని సక్రమంగా చెల్లించని కారణంగా ఈ క్రింద పేర్కొన్న ఋణాలు మావద్ద మొండి బకాయిలుగా ఉన్నవి. వీరు తేది. 19-02-2024 లోపు నగదు చెల్లించి విడిపించుకోవలెను. లేనిచో అట్టి ఆభరణములు తేది. 20-02-2024 మధ్యాహ్నం 3.00 గం.లకు బహిరంగ వేలము బ్యాంకు ఆవరణలో వేయబడును. పై ఋణ గ్రహీతలకు విడివిడిగా నోటీసులు పంపడం జరిగినది. ఏ కారణము చేతనైనా నోటీసులు అందనివారు ఇదే ఆఖరు నోటీసుగా భావించి తమ తమ నగలను విడిపించుకొనవలెను. వేలము తర్వాత ఇంకనూ బాకీ మిగిలి ఉన్నచో ఆ మొత్తం కోర్టు ద్వారా వసూలు చేయబడును. ఈ ప్రకటన వేలము మరియు కోర్టు ఖర్చులు బాకీదారుల నుండే వసూలు చేయబడును. వేలములో పాల్గొనదలచినవారు రూ. 5000/- (అక్షరాల అయిదు వేల రూపాయలు) ధరావత్తు సొమ్ము చెల్లించి బ్యాంకు నిబంధనలకు కట్టుబడి వేలములో పాల్గొనవచ్చును. వేలం నిర్వహించుటకుగాని, రద్దు పరచుటకు గాని బ్యాంకుకు సర్వహక్కులు కలవు.

క్ర. సం.	లోన్ నెం.	ఋణగ్రహీత పేరు, తండ్రి/భర్త చిరునామా	బరువు గ్రాములు
1	042603214001241	జి. కిష్టు	24.800
2	042603214000926	జి. వీరన్న	28.000
3	042603214000383	గుగులోత్ ద్వాలి	26.700
4	042603132000770	బానోత్ బాలోజి	35.400
5	042603132000927	బానోత్ బాలోజి	15.300
6	042603462002506	జి. నరసింహ	25.000
7	042603132001235	బోడ విజయ	42.300
8	042603214002016	బోడ బొజ్య	29.200
9	042603214001794	బి. లచ్చిరామ్	17.100
10	042603214001748	జి. పెద్దసోమ్లా	41.300
11	042603214001612	బోడ మోతీలాల్	16.900
12	042603214001489	బి. ఐరమ్మ	39.000
13	042603214001525	బోడ రాజు	14.700
14	042603214002307	కాలె ఐలయ్య	41.600

సం/- బ్రాంచి మేనేజర్
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, మహబూబాబాద్ శాఖ.

చెక్‌డ్యాం పనులను త్వరగా పూర్తి చేయాలి

డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నర్సింహులపేట : తెగిన కరకట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నర్సింహులపేట, జనవరి 24: మండలంలోని ముంగిమడుగు, జయపురం, కొమ్ముల వంచ పరిధిలో ఆకేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యాం కరకట్ట తెగిపోయిన పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ ఆదేశించారు. బుధవారం ముంగిమడుగు శివారులో ఆకేరు చెక్‌డ్యాం కరకట్ట తెగిపోవడంతో ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. కరకట్టకు, ఆనకట్ట మరమ్మతులకు కావాల్సిన నిధుల ప్రతిపాదనలు తయారు చేసి ఇస్తే ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొస్తామన్నారు. గోపతండా వద్ద డీబీఎం-60 ప్రధాన కాల్వ బ్రిడ్జి పనులు వానకాలంలోపు పూర్తి చేయాలన్నారు. కొమ్ములవంచ చెక్‌డ్యాం వద్ద నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, సోమిరెడ్డి, శంకర్‌నాయక్, దస్రు, ఇరిగేషన్ ఈఈ సుదర్శన్‌రావు, డీఈ రాజ్‌కుమార్, నాయకులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చిన్నగూడూరు : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన 50మంది బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రావుల రాంరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, నాయకులు కమలాకర్, వెంకటేశ్వర్లు, నగేశ్, భిక్షపతి, ఆదాం, జీవన్, మేఘ్యా, లక్‌పతి, మురళి, రాజు, అజయ్, రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

మహబూబాబాద్, జనవరి 24 : పర్యావరణా న్ని పరిరక్షించాలని, సుస్థిర జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం మహబూబాబా ద్ జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో తెలంగాణ గ్రీన్‌కోర్, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన 'పర్యావరణ పరిరక్షణ' కార్యక్రమంలో డీఈవో హాజరయ్యారు. పర్యావరణ పరిరక్షణ వర్క్ షాపునకు ఎంపికైన జిల్లా పరిషత్, ప్రభుత్వ, కేజీబీవీ, మోడల్ స్కూల్ నుం చి 50 మంది టీచర్లు, 150 మంది విద్యార్థులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడారు. కార్యక్రమ రిసోర్స్ పర్సన్‌గా మేజర్ శివకిరణ్, వెంకటేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్ వీ గురునాథరావు, డీఎస్‌వో బీ అప్పారావు, ఏఎంవో చంద్రశేఖర్ ఆజాద్, ఫాతిమా హైస్కూల్ హెచ్‌ఎం ఆరోగ్య మేరి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీఈవో రామారావు

వట్టి వాగుకు నీరు వచ్చేలా కృషి చేస్తాం

- గత ప్రభుత్వంలో వచ్చి ఇప్పుడు ఎందుకు రావడం లేదు..?
- అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే మురళీనాయక్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం, జనవరి 24: మండలంలోని కాట్రపల్లి, అర్పనపల్లి, ఉప్పరపల్లి, ఇంటికన్నె, పెనుగొండ గ్రామాల నుంచి వెళ్తున్న వట్టి వాగుకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సారెస్పీ జలాలు వచ్చాయని, ఇప్పుడు ఎందుకు రావడం లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత సర్పంచుల పదవీకాలం ఈ నెలతో పూర్తి అవుతున్నందున వారి ని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచుల తమ పదవీకాలాన్ని పొడిగించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. అనంతరం ఇ రిగేషన్ అధికారులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రోజుకు 900 క్యూసెక్కుల నీరు విడుదల చేసేదని, ప్రస్తుతం 600 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారని తెలిపారు. ఈ మేరకు వెంకటాపురం నుంచి నీరు వట్టి వాగుకు రావడం లేదన్నారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఏడాది ఆశించిన మేర వర్షాలు పడలేదని, ప్రాజెక్టుల్లో నీరు లేనందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. వట్టి వాగుకు నీరు వచ్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. చిన్న చిన్న సమస్యలకు విద్యుత్ సరఫరాకు అంతరా యం కలిగించొద్దన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పని చేయాలన్నారు. సమావేశానికి అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కాకపోవడం బాధాకరమని, మరోసారి పునరావృతమైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎంపీడీవో రవీంద్రారావు, ఎమ్మా ర్వో దామోదర్, సర్పంచులు జీ సంజీవరెడ్డి, జీ స్వరూప, ఎం సాంబయ్య, జీ రాజు ఉన్నారు. కాగా, కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కళాశాలకు రావడం లేదని, అతడిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

దళితుల అభివృద్ధికి కృషి చేయాలి

కేసముద్రం, జనవరి 24: దళితుల అ భివృద్ధికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను గ్రామంలోని యువతకు వివరించాలని, దళితులు విద్యపై దృష్టి పెట్టాలని, ఉన్నత చదువులు చదువాలన్నారు. కార్యక్రమంలో మందుల కృష్ణమూర్తి, ఎం వెంకన్న, పోలెపాక నాగరాజు, అనంత రాములు, మిట్టగడుపుల యాకయ్య, ఎన్ శ్రీను, ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

నర్సరీల పరిశీలన

దంతాలపల్లి, జనవరి 24: మండలంలోని గున్నెపల్లి, కుమ్మరికుంట్ల, రేపోణి గ్రామాల్లోని నర్సరీలను బుధవారం ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించారు. నర్సరీల్లో పెండింగ్ పనులు పూర్తిచేసి మొక్కలను పెంచే పనులు వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో అఫ్సర్‌పాషా, పంచాయతీ కార్యదర్శి సృజన, సిబ్బంది పాల్గొన్నారు.

బావిలో పడి యువకుడి మృతి

కేసముద్రం, జనవరి 24: బావిలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని కాట్రపల్లిలో బుధవారం జరిగింది. ఎస్సై వంశీధర్ కథనం ప్రకా రం.. గ్రామానికి చెందిన ఏకాంబ్రం-సాంబలక్ష్మి దంపతుల కుమారుడు ప్ర శాంత్ (21) కొన్ని రోజులుగా మతిస్థిమితం లే కుండా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆ యన గ్రామ శివారులోని బావిలో పడి మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

కేసముద్రం, జనవరి 24 : మండలంలోని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్‌కు పాఠశాల పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 60 కుర్చీలను వితరణ చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం కనకయ్య బుధవారం తెలిపారు. కుర్చీలు వితరణ చేసిన సూర్యప్రకాశ్, వెంకన్న, సంధారాణికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల శ్రీధర్, బీరం జనార్దన్‌రెడ్డి, ఓమ సంతోష్ పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు

డోర్నకల్: బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మధు అదే గ్రామానికి చెందిన బాలికను లైగింక వేధింపులకు గురి చేశాడు. దీంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

జిల్లా ఉద్యాన శాఖాధికారి సూర్యనారాయణ

మాట్లాడుతున్న సూర్యనారాయణ

నర్సింహులపేట, జనవరి 24 : ఆయిల్‌పామ్ సాగుకు ఖర్చు తక్కువగా ఉంటుందని, నిరంతర దిగుబడితో పాటు రైతుల భావితరాలకు లబ్ధి పొందే అవకాశం ఉన్నదని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని కొండ్రెడ్డి సోమిరెడ్డి ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి రైతులకు సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇతర పంటలతో పోలిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. డ్రిప్ ద్వారా రోజుకు రెండు నుంచి రెండున్నర గంటల పాటు నీరు అందిస్తే సరిపోతుందని, మూడేళ్ల పంట ప్రస్తుతం కోత దశకు వచ్చిందన్నారు. కోత కోసే ముందు సమాచారం అందిస్తే ఎలాంటి ఖర్చులు లేకుండా మార్కెట్‌కు రవాణా చేస్తారని తెలిపారు. అనంతరం ఉద్యానవన శాస్త్రవేత్త రాంబాబు మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్‌లో అంతర పంటలు సాగు చేసుకొని ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. మొక్క ఒకటి రూ. 20కే అందిస్తారని, ఐదేళ్ల తర్వాత ఎకరానికి రూ.1,25,000 వరకు ఆదాయం వస్తుందని, రైతులు ఆయిల్‌పామ్ సాగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి రాములు, డివిజన్ హెచ్‌వో రాకేశ్, ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్‌కుమార్, డ్రిప్ ఇన్‌చార్జి ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

డీఎస్సీకి ముందు టెట్ నిర్వహించాలి

తొర్రూరు, జనవరి 24: మెగా డీఎస్సీకి ముందు ప్రభుత్వం టెట్ నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంత్ భవన్‌లో టెట్ అభ్యర్థులతో కలిసి ఆయన మాట్లాడారు. టెట్ నిర్వహించకపోతే 3 లక్షల మంది అభ్యర్థులతో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామన్నారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఏడాదికి 2 సార్లు టెట్ నిర్వహించాలని, గతంలో పరీక్ష నిర్వహించి 6 నెలలు అవుతున్నదని, ప్రస్తుతం 3లక్షల మంది అభ్యర్థుల జీవితాలను, భవిషత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరోసారి టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. లేకపోతే తొర్రూరులో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని, దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో టెట్ అభ్యర్థులు బలుగుల ఉపేందర్, తండా సురేశ్, యుగేంధర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, మహేందర్, రాంబాబు, అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు మంద గణేశ్, కార్యదర్శి గూడెల్లి మధు పాల్గొన్నారు.

'మిర్చి'లో తెగుళ్లపై జాగ్రత్తలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 24: ప్రతి రైతు మిరప పంటలో వచ్చే తెగుళ్లపై జాగ్రత్తలు వహించాలని జేవీఆర్ మల్యాల పరిశోధన స్థానం అధిపతి కే భాస్కర్ అన్నారు. బుధవారం మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జేవీఆర్ ఉద్యాన పరిశోధన కేంద్ర, భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో మిర్చిలో మెరుగైన వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఐహెచ్‌ఆర్ అభివృద్ధి చేసిన ఆర్కాతన్వి, ఆర్కా యశస్విని, తేజస్వి, గగన్, శాన్వి మిరప రకాల గురించి రైతులకు వివరించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వ్యాధులు, వాటి నివారణ గురించి తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త మాధవిరెడ్డి, నరేశ్, మాలతి పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు

గార్ల, జనవరి 24: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగంటి రాధాకృష్ణ, ఖదీర్ బాబా, ఉమేశ్, అనిల్ పాల్గొన్నారు.

పండ్లు, దుస్తుల పంపిణీ

ఇనుగుర్తి: మండల కేంద్రంలోని హై స్కూల్‌లో ఎం పీ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కేట్‌కట్ చేశారు. గ్రామాల్లోని వృద్ధులు, పేదలకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం వద్దిరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇనుగుర్తి శాశ్వత దాత వద్దిరాజు రవిచంద్ర నిండు నూరేండ్లు జీవించాలని భగవంతుడిని వేడుకుంటున్నట్లు తెలిపారు. అశోక్‌గౌడ్, బైరు శ్రీనివాస్, తుమ్మనపల్లి సతీశ్, శ్రీధర్, కవిత పాల్గొన్నారు.

ఇనుగుర్తి: వృద్ధులకు పండ్లు,దుస్తులు పంపిణీ చేస్తున్న అభిమానులు

రూ.40 లక్షల విలువైన గంజాయి పట్టివేత

- ఎక్సైజ్ పోలీసులను చూసి వేగంగా వెళ్లి పల్టీ కొట్టిన కారు
- డిక్కీలో వంద గంజాయి ప్యాకెట్లు
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

పట్టుబడిన గంజాయి, నిందితుడి అరెస్టు చూపుతున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు, అధికారులు

తొర్రూరు, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల నుంచి తొర్రూరు వైపు తరలిస్తున్న రూ.40లక్షల విలువ చేసే 200 కిలోల ఎండు గంజాయిను ఎక్సైజ్ అధికారులకు పట్టుకున్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూర్ మండలం సిద్ధాపూర్ గ్రామానికి చెందిన కుంచాల జయచంద్రుడును పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం ఎక్సైజ్‌శాఖ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి జిల్లా రంపచోడవరం వద్ద జయచంద్రుడు గంజాయి కొనుగోలు చేసిన ఇక్కడ విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బీ కృష్ణ నెల్లికుదురు మండలం బంజార స్టేజీ వద్ద అతివేగంతో వస్తున్న స్విఫ్ట్‌డిజైర్ కారు(ఏపీ16డీపీ1148)ను గుర్తించి అనుమానంతో వెంబడించాడు. పోలీసుల రాకను పసిగట్టిన డ్రైవర్ కారును మరింత వేగంగా నడుపుతూ లక్ష్మీపురం వైపు వెళ్లే క్రమంలో టైరు పేలి అదుపుతప్పి వాహనం పల్టీలు కొట్టింది. దీంతో కారు డిక్కీలో నుంచి కొన్ని గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎక్సైజ్ అధికారి కృష్ణ జయచంద్రుడును బయటకు తీసి కారును పరిశీలించారు. అందులో 200 కిలోల గంజాయిని వంద ప్యాకెట్లుగా మార్చి తరలిస్తున్నట్లు గుర్తించి, వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి సీఐ భాస్కర్‌రావుకు అప్పగించారు. వెంటనే ఎక్సైజ్ ఉన్నతాధికారులకు సమాచారం మేరకు విచారణ చేపట్టారు. జిల్లాలో ఇంత పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడడం తొలిసారి అని, మాదకద్రవ్యాల నివారణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా ఎక్సైజ్, పోలీస్‌శాఖకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ సీఐలు, ఎస్సైలు బీ కృష్ణ, డీ భాస్కర్‌రావు, ఎస్ హరీశ్, ఎం రవళి, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి రవాణా..

బయ్యారం, జనవరి 24 : మండలంలోని నామాలపాడు గ్రామ సమీపంలోని ఓ పెంకు ఫ్యాక్టరీ నుంచి మంగళవారం రాత్రి ఎటువంటి అనుమతి లేకుండా మట్టిని తరలించారు. ఫ్యాక్టరీలో పెంకుల తయారీ కోసం కొంతకాలంగా పెద్ద చెరువు మట్టిని తీసుకొచ్చి నిల్వచేశారు. ఈ క్రమంలో ఫ్యాక్టరీలో పెంకు తయారీ నిలిచిపోవడంతో యజమాని మట్టిని మరో వ్యక్తికి విక్రయించాడు. కొనుగోలు చేసిన వ్యక్తి నిబంధనల ప్రకారం మైనింగ్‌శాఖకు రాయల్టీ చెల్లించి, అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో జేసీబీ సహాయంతో సుమారు 10 టిప్పర్లలో మట్టిని లోడ్ చేసి ఖమ్మం తరలించినట్లు సమాచారం. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్సై జీనత్‌కుమార్

బాలికలపై వివక్ష తగదు

గార్ల, జనవరి 24: సమాజంలో బాలికల పట్ల వివక్ష తగదని ఎస్సై జీనత్‌కుమార్ ఉన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఎఫ్‌ఎంఎం సాంఘిక సేవవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ తప్పెట్ల రాజు అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. బాలికలపై వివక్ష కుటుంబ స్థాయి నుంచే ప్రారంభమవుతుందని, దాన్ని రూపుమాపినప్పుడే వారి అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. సంస్థ జిల్లా కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ, మండల కోఆర్డినేటర్లు సమరం శిరీష, నిర్మల పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

డోర్నకల్, జనవరి 24: డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం అదనపు కట్నం వేధింపుల కేసు నమోదైంది. ఎస్సై ఝాన్సీ కథనం ప్రకారం.. తెల్లబండ తండాకు చెందిన నరేశ్, చాప్ల తండాకు చెందిన గుగులోత్ అనితకు 2021లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో రూ.4లక్షలు, 15తులాల బంగారం, రూ.5లక్షల వంట సామగ్రి ఇచ్చారు. ప్రస్తుతం అదనంగా మరో రూ.20 లక్షలు తేవాలని భర్త నరేశ్, అత్త క్రాంతి, ఆడబిడ్డలు జర్పుల విజయ, జాటోత్ సత్య, జా టోత్ చిట్టి, చిట్టి భర్త చరణ్ వేధిస్తున్నారు. బాధితురాలు అని త ఫిర్యాదు మేరకు ఆరుగురిపై వరకట్నం వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాలికల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలి

తొర్రూరు, జనవరి 24: బాలికల సామాజిక ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని డాక్టర్ జ్వలిత, ఎస్సై జగదీశ్ అన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కేజీబీవీలో కేక్‌కట్ చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 2008లో 'బేటీ బచావో-బేటీ పడావో' పథకాన్ని తీసుకొచ్చిన సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ శైలజ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వైద్యులు నందన, ప్రియాంక, నిరంజని, మీరాజ్, ధరావత్ విమల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOSTEL FOR SALE
★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంటచేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సెల్: 8328620934
NTW-000

CHANGE OF NAME
★I, SWAPANASSREE YELLENKI, R/o. H.No. 3-339, Main Road, Parkal, Warangal-Hanumakonda-506 164, TS. Changed My Name as YERRA SWAPNA SRI.
NT-319345

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107*9

PLOT FOR SALE
★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565